జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం | 30 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 8

## రానున్న రోజుల్లో క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు

### ఎమ్మెల్యే విజయరమణ రావు



**సుల్తానాబాద్ , అక్టోబర్ 29, ప్రజాజ్యోతి**

సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే విద్యాలయంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంజెపి విద్యాలయాల టోర్నమెంట్స్, సెలక్షన్స్ సోమవారం ముగియడంతో ఎమ్మెల్యే విజయ రమణరావు పాల్గొని గెలుపొందిన విద్యాలయాల జట్లకు స్థానిక నాయకులతో

మిగతా 2 లో...



## ప్రైవేట్ ఆసుపత్రి నిర్లక్ష్యానికి...

# నిండు ప్రాణం బలి

**డాక్టర్ నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆందోళన.**

**నవంబర్ 4 న బాబు మొదటి జన్మదినం**

**పోలీసుల రాకతో సద్దు మణిగిన వివాదం**

**జమ్మికుంట, అక్టోబర్ 29 ప్రజాజ్యోతి:**

వారం రోజుల్లో నవంబర్ 4న మొదటి జన్మదిన వేడుకలు జరుపుకోవాల్సిన ఏడాది బాబు అనారోగ్య కారణాలతో జమ్మికుంట పట్టణంలోని వాత్సల్య పిల్లల హాస్పిటల్ కి వైద్యం కోసం తీసుకురాగా డాక్టర్ నిర్లక్ష్యంతో బాలుడు మృతి చెందాడని తల్లిదండ్రులు బంధువులు ఆరోపిస్తూ హాస్పిటల్ ఎదుట ఆందోళన చేశారు..తల్లిదండ్రులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన సూరం నరేష్ – నేహాల దంపతుల కుమారుడు రియాన్ష్ జ్వరం, మోషన్స్ తో ఇబ్బంది కాగా వైద్యం కొరకు రావడం జరిగిందని ఓపి చూసిన డాక్టర్ మందులు వాడమని ఇంటికి పంపించినట్లు వారు తెలిపారు. సోమవారం రోజు ఉదయం బాబు పరిస్థితి మరింత విషమంగా ఉండడంతో

మిగతా 2 లో...

## దీపావళి వేడుకలకు ముస్తాబైన

# శ్రీ మహాశక్తి దేవాలయము



**సమస్త భక్తులకు కొంగు బంగారంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి...**

**మహిమాన్విత దివ్య క్షేత్రంలో అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు...**

**కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి**

భారతీయ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగ వేడుకల కోసం కరీంనగర్లోని శ్రీ మహాశక్తి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు కొంగు బంగారంగా మారింది. విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మి గా, విద్యార్థులకు విద్యాలక్ష్మిగా , ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించే వారికి ధనలక్ష్మిగా , సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మిగా, అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ప్రసిద్ధికెక్కింది. శ్రీ శ్రీ శ్రీ విరూపాక్ష హంపి జగద్గురు శంకరాచార్య దివ్య ఆశీస్సులతో శ్రీ మహాశక్తి

మిగతా 2 లో...

## ఐ అండ్ పీఆర్ నూతన కమిషనర్‌కు

# డబ్ల్యూజేఐ అభినందనలు



**హైదరాబాద్, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ విభాగం (ఐ అండ్ పీఆర్) కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.హరీశ్‌ను వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూజేఐ) రాష్ట్ర కమిటీ అభినందించింది. మంగళవారం సెక్రటేరియట్‌లో ఆయనను కలిసి పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు సమర్పించింది. అక్రిడిటేషన్ కమిటీల్లో, మీడియా అకాడమీలో, ప్రభుత్వం నియమించే వివిధ కమిటీల్లో తమ

మిగతా 2 లో...



## ఐ అండ్ పీఆర్ నూతన కమిషనర్‌కు డబ్ల్యూజేఐ అభినందనలు

(మొదటి పేజీ తరువాయి...)

యూనియన్ కు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. దేశంలోని 17 రాష్ట్రాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తమ యూనియన్ తెలంగాణలో చేపట్టిన కార్యక్రమాలను వివరించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడానికి సంబంధించి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులను సవరించి, అన్ని జర్నలిస్ట్ సంఘాలకు కమిటీలో స్థానం కల్పించాలని కోరింది. అలాగే చిన్న, మాధ్యమిక పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియా, ఫొటో, వీడియో జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కమిటీలలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూజేఐ) గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అనిల్ దేశాయ్, ప్రతినిధులు క్రాంతి, సిద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు. ఐ అండ్ పీఆర్ జేడీ శ్రీనివాస్‌తో సైతం ఈ బృందం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యింది. అనంతరం మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని కూడా ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాలు అందజేసింది.

## దీపావళి వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయము...

(మొదటి పేజీ తరువాయి...)

దేవాలయంలో దీపావళి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఆలయనిర్వాకులు తగిన ఏర్పాట్లు చేశారు. మంగళవారం రోజు నుండి దీపావళి మహోత్సవ వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, పూల అలంకరణతో కనువిందు చేసేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సాయంత్రం వేళ అమ్మవార్లకు నాణేలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. 30వ తేదీ ధన త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6:30 గంటలకు అమ్మవార్లకు ఫల పంచామృతం, మంగళ ద్రవ్యాభిషేక కార్యక్రమాలు, 31 గురువారం రోజున నరక చతుర్దశి, దీపావళి పండగ సందర్భంగా ఉదయం ఉదయం ఏడు గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, మహా హారతి , నవంబర్ ఒకటో తేదీ శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు లక్ష్మీ కుబేర హోమము, పూర్ణాహుతి , తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలను చేపట్టనున్నారు. హిందూ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగను ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నాడు నరక చతుర్థి గానూ, అమావాస్యను దీపావళి పుణ్యదినంగా జరుపుకుంటున్నామని, ఈ రోజున శ్రీ మహాలక్ష్మి పూజ జరిపి, రాక్షసుల బాధలు తొలగిన ఆనందాన్ని వ్యక్తం చేయడానికి దీపాలంకరణ చేసి బాణాసంచా కాలుస్తున్నామని, సకల సంపదలకు నిలయమైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని నిష్టతో పూజించే వారికి సిరి సంపదలు సుఖసంతోషాలు చేకూరుతాయని ఆలయ పండితులు తెలిపారు. దీపావళి పండుగనాడు శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని పూజించి అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## రానున్న రోజుల్లో క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి...)



ఉపాధ్యాయులతో కలిసి బహుమతులను అందించిన పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. దేహ దారుధ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. ఇందులో భాగంగానే సీఎం కప్ 2024 నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో, ఒలంపిక్స్ క్రీడల్లో తెలంగాణ సత్తా చాటి చెప్పాలన్నది సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మినిపల ప్రకాష్‌రావు, లాబు రవి, అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, చిలుక సతీష్, జానీ, అబ్బయ్య గౌడ్ , వెంకటరమణ రావు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు మరియు పాఠశాల యాజమాన్యం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రి నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

(మొదటి పేజీ తరువాయి...)



మళ్ళీ అదే హాస్పిటల్ కు డాక్టర్ చూసి బాబు కి పరిస్థితి ఇబ్బందీ కరంగా ఉందని హాస్పిటల్ లో అడ్మిట్ కావాలని సూచించగా అడ్మిట్ అయినట్లు తండ్రి నరేష్ తెలిపారు.. సోమవారం రాత్రి బాబు జ్వరం పెరిగిందని మోషన్స్ తగ్గడంలేదని డాక్టర్ ని పిలవాల్సిందిగా డ్యూటీలో ఉన్న స్టాఫ్ కి చెప్పగా ఈ సమయంలో డాక్టర్ రాదాని రాసిచ్చిన ఈ సిరప్ లు పోస్తే తగ్గుతుందని తల్లిదండ్రులకు సర్ది చెప్పారని కాగా తెల్లవారుజామున బాబు పరిస్థితి మరింత విషమించడంతో డాక్టర్ ని తప్పనిసరిగా పిలవాలని లేదంటే వేరే హాస్పిటల్ కి తీసుకెళ్తామని తల్లిదండ్రులు వాదించగా సిబ్బంది తెలుపగానే డాక్టర్ వచ్చి బాబు పరిస్థితి విషమంగా ఉందని వెంటనే హన్మకొండ లోని పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు సత్వరమే హన్మకొండ కి అంబులెన్స్ లో తీసుకెళ్తుండగానే మార్గమధ్యంలోనే జ్వరంతో కూడిన ఫీట్స్ వచ్చినదని, ఇంతలో అమృత పిల్లల హాస్పిటల్ కి తీసుకెళ్లగా బాబు మృతి చెందాడని డాక్టర్లు తెలిపినట్లు ఆవేదన వ్యక్తం చేశారు..తల్లిదండ్రులు మా బాబు మృతికి జమ్మికుంట లోని వాత్సల్య హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ నిర్లక్ష్యమే కారణంగానే బాబుకు సరైన సమయంలో వైద్యం అందక మృతి చెందాడని కుటుంబ సభ్యులతో బంధువులతో కలిసి వారు హాస్పటల్ ముందు నిరసన వ్యక్తం చేశారు..దింతో భారీ ఎత్తున హాస్పటల్ వద్దకు ప్రజలు ఒకేసారి రావడంతో ఉద్రిక్తత నెలకొనడంతో విషయం తెలుసుకున్న పోలీసులు హాస్పటల్ వద్దకు వచ్చి అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టణ సీఐ వరగంటి రవి బందోబస్తు ఏర్పాటు చేసి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.. ఈ విషయంపై పట్టణ సీఐ వరగంటి రవి ని వివరణ కోరగా బాలుడు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయలేదని సంఘటనకు సంబంధించిన కేసు నమోదు చేయలేదని తెలిపారు. ఈ విషయంపై హాస్పటల్ డాక్టర్ ని వివరణ కోసం సంప్రదించగా ఆయన అందుబాటులో లేరని హాస్పిటల్ సిబ్బంది తెలిపారు..

# అతి త్వరలో ప్రారంభానికి సిద్ధమైన మల్టీపర్పస్ పార్క్

**నగర ప్రజలకు అహ్లాదం...**

**ఆనందం పంచేలా 12 కోట్లతో పార్కు సుందరీకరణ**

**పాటలకు అనువుగా చూపరులను ఆకట్టుకునే 2 కోట్లతో అందమైన మ్యూజికల్ పౌంటెన్**

**మ్యూజికల్ పౌంటెన్ రిహార్సల్స్ ను పరిశీలించిన మేయర్ యాదగిరి సునీల్ రావు**

**500 కే. వీ ట్రాన్స్ఫార్మర్ పార్కులో ఏర్పాటు చేయాల్సి ఉంది**

**మ్యూజికల్ పౌంటెన్ 3 సంవత్సరాల నిర్వాహణ ఏజెన్సీ బాధ్యతే**

**చక్కటీ గ్రీనరీ రకరకాల మొక్కలతో లాండ్ స్కేపింగ్...**

**చిన్నారుల కోసం ప్లే ఇక్యూమెంట్స్ ఏర్పాటు**

**అధికారులు, ఏజెన్సీకి సలహాలు సూచనలు చేసిన మేయర్**

**పార్కు రక్షణ చర్యల కోసం అధికారులకు ఆదేశాలు**



కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి

నగర ప్రజలకు అహ్లాదం, ఆనందం పంచేలా నగరం నడి ఒడ్డున అందమైన మల్టిపర్పస్ పార్క్ ను అతి త్వరలోనే ప్రారంభం చేస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆద్వర్యంలో 6 ఎకరాల స్థలంలో దాదాపు 12 కోట్ల రూపాయల నిధులతో నగరపాలక సంస్థ మల్టిపర్పస్ పార్క్ సుంధరీకరణ పనులను పూర్తి చేసింది. ఇందులో భాగంగా 2 కోట్లతో అందరిని అబ్బురపరిచేలా...చుపరులను ఆకట్టుకునేలా చక్కటి మ్యూజికల్ పౌంటెన్ ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం రోజు కార్పోరేటర్లు ఐలేందర్ యాదవ్, గందె మాధవి మహేష్, ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సి కాంట్రాక్టర్లతో కలిసి మల్టిపర్పస్ పార్క్ లో ఏర్పాటు చేసిన మ్యూజికల్ పౌంటెన్ రిహార్సల్స్ ను మేయర్ యాదగిరి సునీల్ రావు పరిశీలించారు. వివిధ రకాల పాటలకు అనువుగా మ్యూజికల్ పౌంటెన్ పనితీరును, సౌండ్ సిస్టమ్ ను తనిఖీ చేశారు. అధికారులు, ఏజెన్సి కాంట్రాక్టర్లకు పలు సలహాలు సూచనలు చేశారు. అంతేకాకుండా మల్టిపర్పస్ పార్క్ లో అహ్లాదం కోసం చక్కచి గ్రీనరీ, వివిధ రకాల మొక్కలతో ల్యాండ్ స్కేపింగ్, ఈపీడీఎం వాకింగ్ ట్రాక్, ఆంఫీ థియేటర్, గజీభో, చిన్నారుల కోసం వివిధ ఆట పరికరాలను ఏర్పాటు చేయడం జరిగింది. పార్కు విద్యుత్ వినియోగం కు సరిపడా 500 కే. వీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ...కరీంనగర్ నగర ప్రజలకు ప్రతి రోజు సాయంత్రం అహ్లాదం ఆనందం అందించేందుకు మల్టిపర్పస్ పార్క్ ను సుంధరంగా తీర్చి దిద్దామని తెలిపారు. పార్కును 12 కోట్లతో అన్ని రకాల సౌకర్యాలతో సుంధరంగా తీర్చి దిద్దామని తెలిపారు. నగరపాలక సంస్థ ద్వారా నగర వ్యాప్తంగా చాలా పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని.... అందులో మల్టిపర్పస్ పార్క్ చాలా ప్రాముఖ్యత ను కలిగిందని తెలిపారు. పార్కులో అహ్లాద వాతావరణం కలిగేలా చక్కటి గ్రీనరీ, రకరకాల పూల మొక్కలు, సీటింగ్ కోసం బేంచ్ లు, గజీబోలు, చారిత్మాత్మక చిత్రాల ప్రదర్శన కోసం ఒక ఆంఫీ థియేటర్, ఈపీడీఎం వాకింగ్ ట్రాక్, చిన్నారులకు ఆట పరికరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పార్కులోనే వివిధ రకాల ఆహార పదార్థాల కోసం ఫుడ్ కోర్టులు, క్యాంటీన్ కూడ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పార్కులో 2 కోట్లతో ఏర్పాటు చేసిన మ్యూజికల్ పౌంటెన్ వివిధ రకాల పాటలకు అనువుగా మ్యూజిక్ తో వాటర్ డ్యాన్సింగ్ చేస్తూ చూపరులను ఆకట్టుకొని ఆనందం పంచుతుందని తెలిపారు. ప్రతి రోజు 30 నిమిషాల పాటు మ్యూజికల్ పౌంటెన్ ప్రదర్శన ఇచ్చేలా చర్యలు తీస్కుంటున్నామని తెలిపారు. మ్యూజికల్ పౌంటెన్ నిర్వహణ 3 సంవత్సరాల పాటు ఏర్పాటు చేసిన ఏజెన్సి బాధ్యతే అని తెలిపారు. పార్కులోకి ప్రవేశించేందుకు ప్రత్యేక ఎంటీ టికెట్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. పార్కులో విద్యుత్ వినియోగం కోసం 500కేవి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పార్కులోకి వచ్చిన వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నామని... ఆ దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మల్టిపర్పస్ పార్క్ ను అతి త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఐలేందర్ యాదవ్, గందె మధవి మహేష్, ఎస్ ఈ రాజ్ కుమార్, ఈఈ యాదగిరి, డీఈ అయూబ్ ఖౌన్, ఏఈ ఘఫూర్, ఏజెన్సి కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే పక్కా నిర్వహణకు సన్నద్ధం కావాలి

### ప్రతి 150కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)**



కుటుంబాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులు తెలుసుకునేందుకు నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపాలిటీ, సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రంలోని కుటుంబాల ఆర్థిక, విద్య, సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీనికి తగిన విధంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి 150 కుటుంబాలను సర్వే చేసేందుకు ఒక ఎన్యుమరేటర్ ను ఎంపిక చేయాలని,ఎన్యుమరేటర్ లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు అందజేయాలని, ఇంటింటి సర్వే నిర్వహించేందుకు వారికి అవసరమైన పరికరాలు రూట్ మ్యాప్ మొదలగు సహాయ సహకారాలు అందజేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కుటుంబాల ఆర్థిక సామాజిక విద్యా స్థితిగతుల వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి మున్సిపల్ మేనేజర్ హాలీముద్దీన్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

# ఆకస్మాత్తుగా చెలరిగిన మంటల్లో చిక్కుకోని తల్లి కూతుర్ల మృతి





**రామగిరి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**

నిద్రకు ఉపక్రమిస్తున్న తరుణంలో గదిలో ఆకస్మాత్తుగా చెలరేగిన మంటల్లో బంధీయైతల్లి,కూతుర్లుదూర్మరణంచెందినఘటన పెద్దపల్లిజిల్లారామగిరిమండలంలోసోమవారంజరిగింది.గోదావరిఖని ఎసిపి మడత రమేష్తెలిపిన వివరాల ప్రకారం,రామగిరి మండంలోనీ రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాంనగర్ లోని ఒక గృహంలో గల ఒక గదిలో అద్దెకు ఉంటున్నా గడ్డం కనకయ్య - కొమురక్క దంపతులు సెంటినరికాలనీలోనీ పలు హోటల్లలో పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ములకలపల్లి గ్రామానికి చెందిన పోచమ్మ తన కూతురు కొమురక్క ఉంటున్నా ఇంటికి వచ్చి ఇద్దరు సోమవారం రాత్రి నిద్రకు ఉపక్రమించగా, రాత్రి 9 గంటల సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గది ముఖ ద్వారం దగ్గర ఏర్పాటు చేసుకున్న కూలర్లో మంటలు చెలరేగగా వారిద్దరూ ఆ గది నుండి బయటికి వెళ్లేందుకు ఆస్కారం లేకుండా గదిలోనే బందీ అయిపోయిరన్నారు. కూలర్ ప్లాస్టిక్ మెటీరియల్ అయినందున మంటలు ఎక్కువై, గదిలోని మంచము, బట్టలకు సైతం వ్యాపించి గది నిండా పొగ అలుముకున్న పరిస్థితుల్లో బయటికి వెళ్ళేందుకు మరో మార్గం లేక తల్లి కూతుళ్లు కమ్ముకున్న ఆ పొగల్లోనే కోట్టిమిట్టాడుతూ తుది శ్వాస విడిచారు.వీరిద్దరితోపాటు వీరి పెంపుడుకుక్క,గదిలోకమ్మినకోడి సైతంమృత్యువతపడ్డాయనీ మంథని సీఐ రాజు గౌడ్, రామగిరి ఎస్సైచంద్రకుమార్ లతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్టు ఏసీపీ మడత రమేష్తెలిపారు. అదే రాత్రి 11 గంటలకు పని ముగించుకొని కనకయ్య ఇంటికి రాగ, ఇంటి నుండి వస్తున్న మంటలు పోగలను చూసి బంధువులకు, పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఎస్సై చంద్రకుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ వారు అప్పటికే మరణించినట్లు నిర్ధారణకు వచ్చినట్టు తెలిపారు. కాగా షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన ఘటనగా ప్రాథమిక నిర్ధారణకువచ్చిన,అసాధారణరీతిలో ఒక గదిలో నాలుగు ప్రాణాలు పోవడం పై, మృతి చెందిన మానవుల పై వైద్యుల పరిశీలనతో పాటు, మృతి చెందిన జంతువు పై పరీక్షకు పశువైద్యదికారికీ సిఫరాసు చేస్తూ, శాస్త్రీయంగా విచారణ చెపట్టెందుకు ఆదేశించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఏఈ మహేందర్ రెడ్డి, ఎస్ఈ సతీస్, లైన్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

**విద్యుత్ ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు:**

ఘటన జరిగిన విషయాన్ని సోమవారం రాత్రే రామగిరి మండల విద్యుత్ ఏఈ మహేందర్ రెడ్డి కి చేరవేయగా, ఉదయం 9 గంటలు దాటిన ఘటన జరిగిన ప్రదేశానికి రాకుండా, ఆలస్యం చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు రాత్రి నుండి ఉన్నారని, ఉదయం పంచనామా వంటి కార్యక్రమాలు పూర్తి



చేయాల్సిన బాధ్యత కలిగిన విద్యుత్ ఏఈ సంఘటన స్థలానికి ఆలస్యంగా రావడంతో ఎసిపి,సీఐ,ఎస్ఐలు వేచి చూశారన్నారు.అత్యవసర విభాగంలోని విద్యుత్ శాఖలో బాధ్యతాయుతమైన ఏఈగా విధులు నిర్వహిస్తున్నటువంటి మహేందర్ రెడ్డి మండల హెడ్ క్వార్టర్స్ లో నివాసము ఉండకుండా, కరీంనగర్ లో నివాసం ఉండి,మండలానికి వస్తూ,వెళ్తున్నరన్నారు. ఈలాంటి అత్యవసర పరిస్థితులు జరిగినప్పుడు సంఘటన స్థలంలో క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన సదరు అధికారి, క్రింది స్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏఈ మహేందర్ రెడ్డి మండల హెడ్ క్వార్టర్ లో నివాసం ఉండాలనీ డిమాండ్ చేశారు.

**రూ. 25వేలు ఆర్థిక సాయం చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు:**

నిరుపేద కుటుంబానికి చెందిన పోచమ్మ, కొమురక్కలు ఆకస్మాత్తుగా జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన విషయాన్నీ స్థానిక కాంగ్రెస్ నాయకులతో తెలుసుకున్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దహన సంస్కారాలకు రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్ల.శ్రీనివాస్, తులసీరాం గౌడ్, తోట చంద్రయ్య, ముస్త్యాల శ్రీనివాస్, అరెల్లి కొమురయ్య గౌడ్, అవినాష్ గౌడ్ లు మంగళవారం మృతురాలి భర్త కనకయ్యకు అందజేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో మృత దహన సంస్కారాలను దగ్గరుండి పర్యవేక్షించారు.

# మనస్థాపంతో సింగరేణి కార్మికుడి ఆత్మహత్య

**రామగిరి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**



అనారోగ్య సమస్యలతో మనస్థాపన చెందిన సింగరేణి కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. రామగిరి ఎస్సై చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం, సెంటినరీ కాలనీలోని ఎస్టిటు-1265 నంబర్ క్వార్టర్ లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్న సర్వర్ హుస్సేన్(39) ఏఎల్పి లో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.గతకొంతకాలంగా అనారోగ్యసమస్యలతో బాధపడుతున్న హుస్సేన్, సోమవారం రాత్రి అందరూ పడుకున్నాక పక్క గదిలో ఉరిపోసుకుని ఆత్మహత్య పాల్పడ్డారన్నారు. అనారోగ్య కారణాలతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని, హుస్సేన్ భార్య సీమా అంజుం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కూతురు రీంసా(13), కుమారుడు అల్సాఫ్(09) ఉన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకున్న 24వ వార్డు ప్రజలు

### -ప్లకార్డుల ప్రదర్శన..

**హుజురాబాద్ టౌన్, ప్రజాజ్యోతి:**

మున్సిపల్ పరిధిలోని 24వ వార్డు బోర్నపల్లిలో మూడు పసిప్రాణాలు పోయిన దిద్దుబాటు చర్యలు చేపట్టలేదని, 30 లక్షల ఆదాయం ఉన్న మున్సిపాలిటీకి తమ వార్డును బాగు చేయడానికి నిధులు లేవా..? అనే నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని కౌన్సిలర్ పాతరవేణి రాజ కొమురమ్మ ,వార్డు ప్రజలు గంటపాటు అడ్డుకున్నారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలోకి వెళ్లి పోడియం వద్ద నిరసన తెలపడంతో సభలో కొద్దిసేపు రసభసనెలకొంది. మున్సిపల్ చైర్ పర్సన్ ,కమిషనర్ లతో వాగ్వాదానికి దిగారు. తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆందోళన చేశారు. కౌన్సిలర్ల సమక్షంలోనే ఆందోళన చేయడంతో వారికి మద్దతుగా కొందరు కౌన్సిలర్లు నిలిచారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పాతర వేణి రాజకొమురమ్మ,వార్డు ప్రజలు మాట్లాడుతూ..తమ వార్డులో మూలమలుపు వద్ద గత కొన్ని నెలల క్రితం టిప్పర్ బోల్తా పడి ముగ్గురు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సందర్భంగా సెప్టెంబర్ 9 న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రోడ్లపై ఉన్న విద్యుత్తు పోళ్లను, ట్రాన్స్ఫార్మర్ , గేటు వాళ్లను, చెట్లను తొలగించి రోడ్డు వెడల్పు చేస్తామని తీర్మానం చేశారని తెలిపారు. అప్పటినుండి ఎప్పుడూ కమిషనర్ ను అడిగిన నిధులు లేవని సమాధానం చెప్పుతూ పట్టించుకోవడంలేదని వారు మండిపడ్డారు. కమిషనర్ సొంత ఖర్చులకు నిధులు ఉంటాయి కానీ మా వార్డు అభివృద్ధికి నిధులు ఉండవా..? అని నిలదీశారు .30లక్షల ఆదాయం ఉన్న మున్సిపాలిటీకి తమ వార్డును బాగు చేయడానికి నిధులు లేవా..?అని మండిపడ్డారు. తమ బోర్నపల్లి గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపి 24 వ వార్డుగా చేశారని, మాకు మున్సిపాలిటీ వద్దు గ్రామపంచాయతీ ముద్దని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ గందే రాధిక మాట్లాడుతూ.. 24వ వార్డులో నెలకొన్న సమస్యలను నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నెల రోజుల్లో 24 వ వార్డులో మున్సిపల్ కౌన్సిల్ చేసిన తీర్మానం ప్రకారం పనులు చేపడతామని కమిషనర్ సమ్మయ్య ఆందోళన కారులకు హామీ ఇవ్వడంతో కౌన్సిలర్, వార్డు ప్రజలు ఆందోళన విరమించారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



*కరీంనగర్ రూరల్, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి*

కొత్తపెల్లి మండలంలోని ఎలగందల్,కమాన్ పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి తో కలిసి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యం దిగుబడిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు,ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మడుపు మోహానాచారి,కొత్తపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్,కొత్తపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సిరి పురం నాగ ప్రసాద్ మ్,గ్రామ అధ్యక్షులు రుద్ర మనోహర్,బీసీ సెల్ అధ్యక్షులు గుండ మల్లేశం,గ్రామ అధ్యక్షలు ఆరె మల్లేశం,ప్యాక్స్ సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంకార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## అకాడమిక్ హోట్స్ పబ్లిక్ స్కూల్ లో హ్యాండ్ బాల్ సెలక్షన్స్



*కరీంనగర్ రూరల్, అక్టోబర్29, ప్రజాజ్యోతి*

ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని అకాడమిక్ హోట్స్ పబ్లిక్ స్కూల్ లో మంగళవారం రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ బాలికల సెలెక్షన్స్ నిర్వహించారు,ఈకార్యక్రమానికిముఖ్యఅతిథులుగాఅకాడమిక్హోట్స్పబ్లిక్స్కూల్ చైర్మన్ యాదగిరి సుజిత్ రావు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వర్ రావు,కార్యదర్శులు బసరవేణి లక్ష్మణ్ లు హాజరయ్యారు,ఈసందర్భంగావారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలో సెలక్షన్స్కొరకుసుమారు 200మందికి పైగా పాల్గొనగా 16మంది క్రీడాకారులు సెలెక్ట్అయ్యారనితెలిపారు,వీరికివచ్చేనెల 2తేదీనుండి 4వరకుఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందన్నారు. డైరెక్టర్ శిరీషరావు,సంయుక్త కార్యదర్శి నామిలకొండ ప్రభాకర్,హ్యాండ్బాల్ కోచ్ మూలవెంకటేష్,పి ఈటి ఈశ్రీధర్,పెద్దపల్లిసురేందర్,సిరిసిల్ల కృష్ణహరి,పీడీ,పిఈటిలు శ్రీకాంత్, సూర్య, అమర్ సాయి,ఎం శివాజీ, హరీష్,శ్రావంతి,కనకలక్ష్మి,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు,

## ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన పంచాయతి కార్యదర్శులు

*సుల్తానాబాద్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)*



దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కారించాలనిడిమాండ్‌చేస్తూ తెలంగాణపంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్‌రాష్ట్రకమిటీపిలుపు మేరకు నేడు సుల్తానాబాద్ మండలం కార్యదర్శుల ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్ రావుకు మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఔట్ సోర్సింగ్ విధానం రద్దు పరుస్తూ, కార్యదర్శులుగా 4 సంవత్సరాల కాల పూర్తి చేసుకుని క్రమబద్ధీకరణ పొందిన వారికి సర్వీసు కాలంలో పరిగణిస్తూ జీవో జారీ చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న బిల్లులు, నిధులు వెంటనే విడుదల చేయాలని తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు కంక ణాల రాజేష్, వినోద్, సాగర్, రవీందర్ రెడ్డి, రణధీర్, రమేష్, మంగ రెడ్డి, సౌమ్య, రాధ, మౌనిక పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన వెంకటేశ్వరపల్లె గ్రామస్తులు

**★ మార్కెట్ లో ఉండే ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వాలని విన్నపం..**

**★ పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం...**

**★ సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు.**



*సైదాపూర్ అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)*

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెంకటేశ్వర్ల పల్లె గ్రామస్తులు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళవారం కలిసి గ్రామ సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి,గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.సైదాపూర్ మండలానికి వ్యవసాయ మార్కెట్ మంజూరు అయినందున ఇట్టి వ్యవసాయ మార్కెట్ కు వెంకటేశ్వరపల్లె గ్రామానికి చెందిన ఐదు ఎకరాలస్థలము విరాళంగా ఇచ్చినందుకుగాను అందులో ఉండే ఉద్యోగుల గురించి హమాలీల గురించి సిబ్బంది నియామకాలపై మంత్రికి విన్నవించినట్లు చెప్పారు.మార్కెట్ లో ఉండే ఉద్యోగాలను వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని,గ్రామంలో వివో మహిళా సంఘం భవన నిర్మాణం కోసం 20లక్షలు ఎస్సీ, మాల కులానికి కమ్యూనిటీ మిగులు పనులకు 10లక్షల నిధులు,వెంకటేశ్వర్లపల్లెలో అంగన్వాడి బిల్డింగు బ్యాలెన్స్ పనులకు 5లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు.ముదిరాజుల కులస్తులకు దేవుని కుంట,బతుకమ్మ ఆడే బోడ బండ స్థలము గుట్ట స్మశాన వాటిక స్థలము ఆకునూరు రెవెన్యూ నుండి వెంకటేశ్వర్లపల్లె నూతన గ్రామపంచాయతీ వచ్చే విధంగా చూడాలని మంత్రిని వేడుకున్నారు.ఎస్సీ మాదిగ కులానికి కమ్యూనిటీ హాల్ భవనంకు 10లక్షల రూపాయలు,బతుకమ్మ బండ వరకు సిసి రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయిశెట్టి చంద్రయ్య,బొడిగె పద్మజ కొమురయ్య,గాజురవేణి వెంకటస్వామి,గాజురవేణి నరసయ్య,గాజరవేణి మల్లయ్య, తాళ్ల చంద్రమౌళి,బోడిగా సంజీవ్,గొల్లపల్లి శ్రీనివాస్,బత్తుల జయపాల్,బొడిగ చంద్రమౌళి, బొడిగ కరుణాకర్,బొడిగ శ్రీకాంత్, రావిశెట్టి రఘుపతి,రాయిశెట్టి ఐలయ్య,రాయచోటి కొమురయ్య, దయ్యాల ఉదయ,పుట్ట కనకయ్య,మెడవేని కొమురయ్య, భాషవేణి కొమురయ్య,గుర్రం మల్లయ్య,చెడమాకి తిరుపతి,మారెళ్ళ ఐలయ్య,మెడవేని సదానందం,శతుకు రవీందర్,వేముల చంద్రమౌళి, సుతుకు లక్ష్మీకాంత్,బొడిగ తిరుపతి,బొడిగ రమేష్,గంగిశెట్టి రాజయ్య,నార్ల శ్రీనివాస్,బూర్తుల తిరుపతి,రాయశెట్టి వనరాజు, కొండి తిరుపతిలు,గ్రామస్తులు మంత్రికి పలు సమస్యలపై విన్నవించినట్లు తెలిపారు.ఇట్టి సమస్యలపైన మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ కు వెంకటేశ్వర్లపల్లి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మంత్రి ఆదేశాలతో పుష్కర ఘాట్ పనులు షురూ

*రామగిరి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):*

మండలంలోని ముస్త్యాల గ్రామంలో పుష్కర ఘాట్ పనులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో ఎట్టకేలకు సింగరేణి యాజమాన్యం మంగళవారం ప్రారంభించింది. గ్రామానికి అనుకోని గోదావరి నది పరుతున్న పుణ్య స్నానాలు ఆచరించడానికి సరైన సదుపాయలు లేవని, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు నూతన పుష్కర ఘాట్ నిర్మాణం కొరకు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికీ తీసుకెళ్లగా, స్పందించిన ఆయన నూతన పుష్కర ఘాట్ నిర్మాణనికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో మంగళవారం ఆర్జీ–1 ఏరియా సివిల్ విభాగ అధికారులు ప్రత్తిపాదిత పుష్కర ఘాట్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, ఎస్టిమేట్ కొరకు కొలతలు తీసుకున్నారు. గ్రామంలో పుష్కర ఘాట్ నిర్మాణం జరుగుతుందటంపై ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు, మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

**ఏ ఐ టి యూ సి నాయకులు**

*గోదావరిఖని, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి)*

ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు విజ్ఞప్తి చేశారు.మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 30న గనులు, డిపార్ట్మెంట్లు ఓసిపి 5లలో ఏఐటియుసి పతాకాలను ఎగురవేయాలని,31న గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఉదయం 10 గంటలకు ఏఐటియుసి పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని,దేశ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి అనేక పోరాటాలు,సమ్మెలు చేసి అనేక చట్టాలను సాధించి పెట్టిన ఘనత ఏఐటియుసి కే దక్కుతుందన్నారు.సింగరేణి లో ఏఐటియుసి పోరాటాల ఫలితంగా కార్మికుల కు లాభాల్లో వాటా,దసరా అడ్వాన్సు, దీపావళి బోనస్,అనేక ఇంక్రిమెంట్ లు,అలవెన్సులు సాధించారన్నారు.ఈ నెల 31న సింగరేణి లో సెలవు ఉన్నందున 30 న ఉదయం 7 గంటలకు అన్ని గనులు,డిపార్ట్మెంట్లు లపై,31న స్థానిక భాస్కర్ రావు భవన్ లో ఉదయం 10 గంటలకు ఏఐటియుసి పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు.సంఘటితఅసంఘటిత రంగాల కార్మికులు ,ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో నాయకులు మాదన మహేష్,పర్లపెల్లి రామస్వామి,ఉప్పులేటి తిరుపతి,తాళ్ళపెల్లి శ్రీనివాస్,ఆశాల సారయ్య,గుంపుల కుమారస్వామి,తాళ్ళపెల్లి సురేందర్, వినయ్ కుమార్,ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ పాల్గొన్నారు.



# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ధాన్యం కొనుగోలను కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి



సైదాపూర్ అక్టోబర్ 29 :(ప్రజాజ్యోతి)

ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని వెనేక్కేపల్లి విశాల పరపతి సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని 18గ్రామాల్లో విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి ప్రారంభించారు. చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని,ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు.ఏ గ్రేడ్ వరిధాన్యం ధర 2320,సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాకులకు సూచించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్,డైరెక్టర్లు బొమ్మగాని రాజు,నమిడ్ల జమున,గుండేటి జయకృష్ణ,పల్లెని ప్రవీణ్ రావు, ఏలూరు తిరుపతిరెడ్డి,చాడ ప్రకాష్‌రెడ్డి,ఓల్లద్రి మహిపాల్ రెడ్డి, గుగులోతు లక్ష్మి,నాయకులు రాఘవులు,ఎర్రల శ్రీనివాస్,భాషవేణి సంపత్,కచ్చు రవి,తిప్పారపు భువనచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి పొన్నం

### నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న మంత్రిపై విమర్శలా...

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి..

చిగురుమామిడి అక్టోబర్ 29:(ప్రజాజ్యోతి)



సుందరగిరి గ్రామంలో నిర్వహించినటువంటి మీడియా సమావేశంలో చిగురు మామిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నిన్న చిగురుమామిడిలో బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు సతీష్‌సతీష్‌బాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి దానిలో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండలాన్ని పట్టించుకోవడంలేదని ఆరోపణలు చేయడం జరిగిందన్నారు.ఇలాంటి ఆరోపణలు చేయడం మాజీ శాసనసభ్యులకు తగదు అన్నారు. చిగురుమామిడి మండలంపై మంత్రికి ఎనలేని ప్రేమ ఉన్నదని దానిని ప్రజలు చూస్తున్నారని అన్నారు.మంత్రిగారు మండలానికి వచ్చినప్పుడు ప్రతి ఒక్కరి సమస్యలు విని వారికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.గత పది సంవత్సరాలలో మీరు మండలానికి చేసిన అభివృద్ధి ఏమిటి అని ప్రశ్నించడం జరిగింది. గతంలో చిగురుమామిడి ప్రాంతాన్ని సిద్దిపేట జిల్లాలో కలిపి ఎందుకు మీరు చూడలేదా అని ప్రశ్నించారు.తెలంగాణ కోసం పార్లమెంటులో పోరాడిన మహనీయుడు పొన్నం ప్రభాకర్ గారు అని నియోజకవర్గంలోని ప్రజల సాధక బాధకాలు తెలుసుకునేందుకు ముందుంటున్నాడని అన్నారు. మీరు గతంలో మాట్లాడిన కుర్చీ వేసుకుని పూర్తి చేస్తా అని చెప్పిన ప్రాజెక్టులు పూర్తి చేయలేదని నియోజకవర్గానికి మంత్రి అయిన వెంటనే ఎల్లమ్మ చెరువు సుందరీ కరణ ఎలా జరిగిందో చూడాలని అన్నారు. గత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు మీకు వ్యక్తిగత ఆప్తుడని అయినా కూడా మీరు నియోజకవర్గానికి ఏమి చేయలేకపోయారని విమర్శించారు. గండి పెల్లి గౌరవెల్లి రిజర్వాయర్ల కాలువలకు టెండర్లు కూడా పిలవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎన్ని పనులు చేస్తున్న విమర్శించడం తగదు అని మీరు కూడా మంత్రి గారికి అండగా ఉండాలని వారి వెంబడి నిలబడాలని అన్నారు.సుందరగిరి బొమ్మనపల్లి ఉల్లం పెల్లి గ్రామాలకు సబ్ స్టేషన్ మంజూరు కూడా జరిగిందన్నారు. మండలంలోని అన్ని కులాల వారికి వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. అలాగే వడ్ల కొనుగోలు సెంటర్కు వచ్చిన ధాన్యాన్ని ప్రతి గింజను కొనుగోలు చేస్తామని గతంలో మాదిరిగా కాకుండా రైతు సోదరులు తృప్తిపడే విధంగా కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్ తాజా, మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్,ఓరుగంటి భారతీదేవి ,మాజీ ఉపసర్పంచ్ జీల సంపత్,నునుగొప్పుల ఐలయ్య , గందె రాజయ్య, గందె రాజు, బట్టు శ్రీనివాస్, జీల శ్రీకాంత్ కొమ్ము సందీప్,తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉపాధ్యాయుడి పై పోక్సో కేసు నమోదు

### మనుమరాలు వయసున్న బాలికతో అసభ్య ప్రవర్తన



జమ్మికుంట, అక్టోబర్ 29,ప్రజాజ్యోతి :

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమ సమాజ స్థాపనకు బీజం వేసి విద్యార్థుల కు ఉజ్వల భవిష్యత్తును అందించే పవిత్రమైన ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఒక కీచకుని వాలే అభం శుభం తెలియని తనకు మనుమరాలు వయస్సు కలిగిన బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది.. జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 20వ, వార్డుకు చెందిన నామని సత్యనారాయణ 53 సంవత్సరాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు సోమవారం సాయంత్రం 5గంటల 30 నిమిషాల సమయంలో తన ఇంటి పరిసర ప్రాంతంలో ఆడుకుంటున్న సుమారు 11 సంవత్సరాల మైనర్ బాలికను పిలిచి జామకాయలు ఇస్తానని మాయమాటలు చెప్పి మభ్యపెట్టాడు, ఇంటి లోపలికి వచ్చిన బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాలిక గట్టిగా కేకలు వేసింది, బాలిక కేకలు వేయడంతో భయపడిన కీచక ఉపాధ్యాయుడు బాలికను వదిలిపెట్టి విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించడంతో బాలిక భయపడుతూ బిక్కుబిక్కుమంటూ ఇంటికెళ్ళిందని, కూలి పనికి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి వచ్చిన బాలిక తల్లి బాలికను పిలువగా వణుకుతూ బాలిక రాగా బాలిక జరిగిన విషయం తల్లికి చెప్పడంతో తల్లి తన భర్తతో కలిసి సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారని, తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పై పొక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు.. మంగళవారం ఉదయం పోలీసులను పంపి నామిని సత్యనారాయణ ను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.



# అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన డి.వేణు

రామగిరి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి ):



పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా డి.వేణు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన బదిలీలలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా పని చేస్తున్న డి.వేణును పెద్దపెల్లి జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను అదనపు కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# విద్యుత్ చార్జీల పెంపు విరమణ పట్ల బీఆర్ఎస్ సంబరాలు



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి :

విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి చార్జీలు పెంచకుండా నిలువరించినందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం సాయంత్రం అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీల పేరిట 18,500కోట్లు తెలంగాణ ప్రజలు, రైతులపై భారం వేయాలని చూసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ పోరాటంతోనే ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతే బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుంది అన్నారు. ఇది తెలంగాణ పార్టీ విజయం కాదని తెలంగాణ ప్రజల విజయమని అన్నారు. అనంతరం ఒకరికొకరు సీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, అపరాద ముత్యం రాజు, ముక్క రమేష్, కేసిరెడ్డి లావణ్య, మారేపల్లి సుశీల, నాయకులు ఇమ్రాన్, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించాలని గ్రామస్తుల వినతి

సుల్తానాబాద్, అక్టోబర్ 29( ప్రజా జ్యోతి ):

మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో గల సర్వే నంబర్ 773లో దాదాపు నాలుగున్నర ఎకరాల ప్రభుత్వ బంజరాయి భూమి ప్రైవేట్ వ్యక్తుల చేతిలో అక్రమనకు గురి అయిందని అట్టి భూమిని వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి కేటాయించాలని గ్రామానికి చెందిన నోముల రాజి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొల్లూరు సతీష్ పుట్ట సదయ్య నోముల రాజిరెడ్డి చిక్కుడు స్వామి తదితరులు గ్రామస్తులు అన్ని కుల సంఘాల నాయకులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి అందుబాటులో ఉన్న ఇట్టిస్థలం ప్రజల అవసరాలకు ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఎమ్మెల్యే విజయ రమణారావు సానుకూలంగా స్పందించి స్థలం కొనుగోలు కేంద్రాలకు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విలేకరికి పరామర్శ



సైదాపూర్, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి

కరీంనగర్ జిల్లా సైదాపూర్ నమస్తే తెలంగాణ రిపోర్టర్ అనగోని తిరుపతి గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకు ఫ్యాక్చర్ కాగా సమాచారం తెలుసుకున్న పీఆర్పీ న్యూస్ ఛానెల్ (ఎండీ&సీఈఓ) పత్తెం రమేష్, మైత్రి రిపోర్టర్ జీడి నాగేష్, సైదాపూర్ సూర్య రిపోర్టర్ బుల్లి రంజిత్, మన తెలంగాణ రిపోర్టర్ పత్తెం శ్రీనివాస్ లు మంగళవారం వారిని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును తిరుపతిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## కడుపు నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

కొడిమ్యాల, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి):



కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపాడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రామకిష్టాపూర్ గ్రామానికి చెందిన మొర్రి దేవయ్య(74) పదిరోజుల క్రితం కడుపు నొప్పి రావడంతో భరించలేక పురుగులమందు తాగాడు. కుటుంబీకులు వెంటనే కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి కొడుకు మొర్రి లింగమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపాడు.

## ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

ఇల్లందకుంట, అక్టోబర్29, ప్రజాజ్యోతి:

ఇల్లందకుంట మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి వేడుకలను మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు... జయంతి సందర్భంగా ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కొత్వాల తిరుపతి నాయి మాట్లాడుతూ మొదటి ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అని, వ్యాధుల నివారణకు ధన్వంతరి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యరంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ధన్వంతరి వైద్య సేవలను ఆదర్శంగా తీసుకొని నాయి బ్రాహ్మణ కుల మహిళలు పూర్వకాలం నుండి ఎలాంటి ఆపరేషన్లు లేకుండా ఆస్పత్రి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎందరికో పురుడుపోసరని, ఇప్పటికీ కొంతమంది నాయి బ్రాహ్మణ మహిళలు గర్భిణీలకు పురుడు పోస్తున్నారని అలాంటి వారిని ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రులలో ఉద్యోగం కల్పించాలని, దీనితో ఆపరేషన్లు లేకుండా మహిళలకు సాధారణ ప్రసవాలు జరుగుతాయని ఈ సందర్భంగా వారు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల నాయి బ్రాహ్మణ సంఘం కార్యదర్శి మురహరి రాజు నాయి, మండల అధ్యక్షులు కురిమిండ్ల చిరంజీవి నాయి, మండల యువసేన అధ్యక్షులు మురహరి అనిల్ నాయి, కార్యదర్శి విజయగిరి మహేష్ నాయి, మురహరి రాజయ్య నాయి, జంపాల రితీష్ నాయి, శ్రీరాముల కిషన్ నాయి, సంధిలా సారయ్య నాయి, విజయగిరి యాదగిరి నాయి, చెన్న శ్రీనివాస్ నాయి, విజయగిరి ప్రశాంత్ నాయి లు పాల్గొన్నారు.



# త్వరలో పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)



సుల్తానాబాద్ మండలం సుద్దాల, రేగడి మద్దికుంట, అల్లిపూర్, రామునిపల్లి, కనుకుల, మంచిరామి, తొగర్రాయి గ్రామాల్లో మంగళవారం సింగిల్ విండో, ఐకెపి వద్ద కొనుగోలు సెంటర్లను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భాగస్వామ్యం, వారి ఆశీస్సులతోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు వరి నాట్లు వేసింది మొదలుకొని పంటలకు సాగునీరు అందించడం, వడ్లు అమ్మే వరకు తాను వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నట్టు చెప్పారు. రైతుల ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని చెప్పారు. అందుకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి తిరిగి పంటలకు పెట్టుబడి కోసం రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత సీజన్లో రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఒక రైతుకు పరిమితి లేకుండా ప్రతి క్వింటాలుకు బోనస్ చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదన్నారు. ఏనాడు రైతుల సంక్షేమం పట్టని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తోందని, ఇలాంటి నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మినపల ప్రకాష్ రావు చిలుక సతీష్ సాయిరి మహేందర్ వేగోళం అబ్బయ్య గౌడ్ సింగిల్ విండో చైర్మన్లు సీఈవోలు కాంగ్రెస్ నాయకులు రైతులు పలువురు పాల్గొన్నారు.

# జిల్లా కారాగారం సందర్శించిన కలెక్టర్





కరీంనగర్ క్రైం, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి

,జిల్లా కేంద్రంలోని కారాగారాన్ని మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి పది స్మార్ట్ టీవీలను జైలు సూపరిటెండెంట్ కె.శ్రీనివాస్ కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జైలులోని ఖైదీల బ్యారక్ లు తిరుగుతూ వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. కిచెన్, క్యాంటీన్, ఖైదీలు స్వయం ఉపాధి పొందే ఫ్యాక్టరీ, టైలరింగ్ రూములను, టెలిఫోన్ రూమ్, లైబ్రరీ, హాస్పిటల్ బ్యారక్ పరిశీలించి జైలులో ఖైదీలకు అందిస్తున్న భోజనం వివరాలను తెలుసుకున్నారు. అలాగే స్టోర్ రూమ్ వెళ్లి సరుకుల నాణ్యతను పరిశీలించారు. కలెక్టర్ బ్యారక్ లో టీవీ ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జైలు జీవితం గడుపుతున్న వారిలో మానసిక ఆందోళనను దూరం చేస్తూ, వారిలో సత్ప్రవర్తనను పెంపొందించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అన్నారు, అండర్ ట్రయల్ ముద్దాయిలు, ఖైదీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, జైలు నిబంధలకు అనుగుణంగా అన్నివసతి, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఖైదీల్లో మార్పు వచ్చేందుకు జైలు వాతావరణం దోహదపడాలన్నారు, ఈ కార్యక్రమం లో జిల్లా జైలర్లు పి శ్రీనివాస్, రమేష్, డిప్యూటీ జైలర్లు ఎ. శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేది

### అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### దీపావళి బాంబు పేలలేదు ...తుస్సుమంది

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందరసింగ్

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:



కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేది అని, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మేయర్ రవీందర్ సింగ్ తెలిపారు. మంగళవారం నగరంలోని ఓ హోటల్ నిర్వహించిన విలేకరుల సామావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుట్రల్లో పోలీసులు పావులుగా మారుతున్నారని ఆరోపించారు. పనిభారం భరించలేక పోలీసులు నిరస నకు దిగడం తాను ఎన్నడు చూడలేదన్నారు. వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని సూచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దీపావళి బాంబు పేల్చుతనని అన్నాడని ఆయన ఇంట్లోనే ఈడీ అధికారులు సోదాలు చేసి బాంబు పేల్చారని ఎద్దేవా చేశారు. హోంమంత్రి సీఎం చేతిలో ఉందని గాని పొంగులేటి హోంమంత్రిగా వ్యవహరించడం విచిత్రంగా ఉందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది ఇంట్లో జరిగిన గృహ ప్రవేశ వేడుకల్లో మద్యం దొరికితే దానికి రేవ్ పార్టీలాగా పేర్కొనడం సరికాదన్నారు. కాంగ్రెస్ మంత్రులు, నాయకుల ఇళ్లల్లో సోదాలు చేస్తే విదేశీ మద్యం పదుల సంఖ్యలో బాటిల్ దొరుకుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై కేటీఆర్ ఫ్యామిలీని టార్గెట్ చేసి ఇబ్బందులకు గురుచేస్తున్నారని ఆరోపించారు. క్షక్ష్య పూరిత రాజకీయాలను మానుకోని పరిపాలన పైదృష్టిసారించాలన్నారు. రాష్ట్రంలో బి.ఆర్ఎస్ గ్రాఫ్ పెరిగిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్. పెండ్యాల మహేష్, కెంసారం తిరుపతి తదితరుల పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల ఘటన పై అధికారులు చర్యలు తీసుకోవాలి

**విద్యార్థుల ఆరోగ్యం పట్ల అధికారులు శ్రద్ధ వహించాలి.. బిజెపి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి**

*ముత్తారం అక్టోబర్, 29 (ప్రజా జ్యోతి )*




మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 55 మంది విద్యార్థినులు అస్వస్థకు గురికాగా, విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి మంగళవారం రోజు కస్తూర్బా బాలికల కళాశాలలను సందర్శించి సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డంప్ యార్డ్ కాలేజీకి దగ్గర ఉండటం వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుంది అదేవిధంగా సెప్టిక్ ట్యాంకు డ్రైనేజీ సిస్టం సరిగ్గా లేకపోవడం వలన దుర్వాసన క్లాస్ రూమ్ లోకి మరియు హాస్టల్ మెస్ లోకి రావడం జరుగుతుంది. దీంతో విద్యార్థులు అస్వస్థకు గుర్రై చాలా ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయాన్ని పెద్దపెల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సంబంధిత అధికారులు అప్రమత్తమై ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీరితో ముత్తారం మండల అధ్యక్షులు బిరుదు గట్టయ్య, మంథని టౌన్ ఇంచార్జ్ పేయ్యల కుమార్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి హరీష్‌రావు, సీనియర్ నాయకులు మూగ మల్లేష్, మారం శ్రీనివాస్ రెడ్డి, దేవునూరి కొమురయ్య, కెక్కర్ల మహేష్, దాసరిప్రశాంత్ గౌడ్, మల్లయ్య, పిట్టల రాజమల్లు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యార్థులను పరామర్శించిన పుట్ట మధుకర్

**విద్యార్థుల అస్వస్థత ఘటనను పై అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి..**

*ముత్తారం అక్టోబర్, 29 (ప్రజా జ్యోతి )*



మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇటీవల అస్వస్థకు గురైన విద్యార్థులు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. జరిగిన సంఘటన గల కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు హాస్పటల్ డాక్టర్లతో మాట్లాడి విద్యార్థులకు సరియైన వైద్యం అందించాలని డాక్టర్లతో కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాఠశాల ఆవరణలో సంఘటనకు మూడు రోజుల క్రితం పరిశుభ్రత కోసం గడ్డి మందు పిచికారి చేయడం జరిగిందని పిచికారి చేసిన గడ్డిని విద్యార్థులచే తొలగించిన క్రమంలో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీనికి గల కారణాలను పై అధికారులు విచారణ చేసి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పాక్స్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు మూడు డిఏలు ప్రకటించాలి

**జిల్లా కౌన్సిలర్ పురుషోత్తమూర్తి**

*జమ్మికుంట, అక్టోబర్29,ప్రజాజ్యోతి:*



ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఒక డి ఏ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు అసంతృప్తి గా వున్నారని రాష్ట్ర టీచర్స్ యూనియన్ జిల్లా కౌన్సిలర్ పురుషోత్త మూర్తి అన్నారు..జమ్మికుంట మండలం రాష్ట్రటీచర్స్ యూనియన్ సమావేశానికి హాజరైన జిల్లా కౌన్సిలర్ పురుషోత్తమూర్తి మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం తెలంగాణ జె ఏ సి తో జరిపిన చర్చల తర్వాత తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ సమావేశం అనంతరం ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఒక డి ఏ ప్రకటించింది .ఇది ఎంత మాత్రం ఆ ఆమోదయోగ్యం,, కాదని దాటవేసే ధోరణి మాత్రమే అని పెండింగ్లో ఉన్న ఐదు డిఏలలో కనీసం మూడు డి ఏ ల నైనా ప్రకటిస్తే బాగుండేదని రాష్ట్ర టీచర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా కౌన్సిలర్ పి పురుషోత్తం మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ ఏరియల్స్ అన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైమరీ టీచర్స్ కి టీచర్స్ ఎమ్మెల్సీ కి ఓటు హక్కు లేనందున గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల రాష్ట్ర టీచర్స్ యూనియన్ కార్యవర్గ సభ్యులు ,టీచర్లు గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు.

# మెడికల్ సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన సురభి నవీన్

*కోరుట్ల అక్టోబర్ 29 ప్రజా జ్యోతి*

కోరుట్ల పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన తుమ్మ రాజేశం, శ్రీదేవి దంపతుల కుమార్తె అక్షిత ఇటీవల జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ మంగళవారం అక్షితను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో 07,వ వార్డు బిజెపి ఇన్చార్జి గుద్దేటీ రాజేందర్, బూత్ అధ్యక్షులు పత్తి సురేష్, నాయకులు తిరుమల వాసు, సోరుపాక రమేష్, సడిగే మహేష్, స్థానిక బీజేపీ, బిజెవైయం నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సురభి నవీన్



*కోరుట్ల అక్టోబర్ 29 ప్రజా జ్యోతి*

కోరుట్ల పట్టణంలోని అయోధ్య పట్టణానికి చెందిన దండగుల తిమ్మయ్య తండ్రి గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ మంగళవారం వారి నివాసానికి వెళ్లి తిమ్మయ్య, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురభి నవీన్ కుమార్ వెంట వార్డు ఇన్చార్జి గుద్దేటి రాజేందర్, బూత్ అధ్యక్షులు పత్తి సురేష్, నాయకులు తిరుమల వాసు, సోరుపాక రమేష్, సడిగే మహేష్, బీజేపీ బిజేవైయం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# జీడి రవితేజను సన్మానించిన న్యాయవాదులు



**హుజురాబాద్, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి :** వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది జీడి రవితేజను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా నియమించడం పట్ల హుజురాబాద్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం న్యాయవాదుల ఆధ్వర్యంలో రవితేజను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు, రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ అశోక్ గౌడ్ లకు రవితేజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బత్తుల తిరుపతి, రుద్రారం రవీందర్, బోనగిరి శివరామకృష్ణ, మొలుగూరి విక్రమ్, హరిహరన్, మౌషం మౌనిక, హరికృష్ణ గౌడ్, మోరే కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# టి డ బ్ల్యూ జె ఎఫ్ నియోజకవర్గ కమిటీలు రద్దు

**నూతన కమిటీని త్వరలోనే ఎన్నుకుంటాం. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతి రెడ్డి బాబురావు.**



**జమ్మికుంట, అక్టోబర్ 29,ప్రజాజ్యోతి :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ హుజరాబాద్ నియోజకవర్గ కమిటీని రద్దు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతి రెడ్డి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గం కమిటీలను జిల్లా కమిటీ రద్దు చేయడం జరిగిందని వారు తెలిపారు. నేటి నుండి ఇవి అమల్లోకి వస్తాయని నూతన కమిటీలు ఎన్నుకునే వరకు త్వరలోనే నియోజకవర్గానికి కన్వీనర్ కో కన్వీనర్ల ను నియమిస్తామని వారు తెలిపారు. త్వరలోనే నూతన కమిటీలను ఏర్పాటు చేసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకుంటామని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణార్థం కొవ్వొత్తుల ర్యాలీ

*కరీంనగర్ క్రైం, అక్టోబర్ 29,ప్రజాజ్యోతి,*

పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా వారి సంస్మరనార్థం మంగళవారం అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మి నారాయణ చేతుల మీదుగా కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ఇందిరాచౌక్ గీతా భవన్ చౌరస్తా నుండి పోలీసు హెడ్ క్వాటర్స్, పోలీసు అమరవీరుల విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా వారి త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. పోలీస్ అమరవీరులు త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు వెంకటరమణ, నరేందర్, వేణుగోపాల్, మాధవి, కాశయ్య, అమరవీరుల కుటుంబ సభ్యులు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## జగిత్యాల పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



*జగిత్యాల, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి*

అత్యవసరసమయంలో ఎంతోమంది ప్రాణాలనుకాపాడుతు యువతకు ఆదర్శంగా నిలుస్తూన్నా మహ్మద్ ముస్తాక్ ( మున్ను ) సోషల్ వర్కర్ బ్లడ్ డోనర్ రాయికల్ చింత సుధీర్ మోటివేటర్ బ్లడ్ డోనర్ కి శాలువాతో సత్కరించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్జగిత్యాల జిల్లా పోలీస్ అమరవీరుల త్యాగాలకు నిదర్శనంగా వారి త్యాగాలు ఎలాలేనివి అని గుర్తు చేసుకుంటూ మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది ఈ మహత్తర కార్యక్రమం లో జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అడిషనల్ ఎస్పి బింరావ్, డిఎస్పి రఘుచందర్ జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ రూరల్ సీఐ కృష్ణకాంత్ మరియు ఎస్ఐ లు ట్రాఫిక్ ఎస్ఐలు కానిస్టేబుల్లు ఆర్మీజవాన్ లు మరియు అధిక సంఖ్యలో యువత కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రత్యేకంగా రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ మెంబర్ మంచాల కృష్ణ తోటి రెడ్ క్రాస్ మెంబర్ సిరిసిల్ల శ్రీనివాస్ రెడ్ క్రాస్ మెంబర్ టీవీ సూర్యం రాయికల్ ఎస్ సుధీర్ రావు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ను సన్మానించిన సుతారి రాజేందర్



*కోరుట్ల , అక్టోబర్ 29, ప్రజాజ్యోతి*

తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ను మంగళవారం కోరుట్ల లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఈమధ్యనే తను జాతీయ సేవరత్న అవార్డు పొందిన సందర్భంగా సన్మానించినట్లు మరియు వచ్చే నెల 8న జగిత్యాలలో జరగనున్న తన సోదరుని వివాహానికి రావల్సిందిగ ఆహ్వానించినట్లు కోరుట్ల నియోజకవర్గ మున్నరుకాపు సంఘం, ప్రజాసంఘాల జేఏసీ కో ఆర్డినేటర్ డా. సుతారి రాజేందర్ తెలిపారు. కలిసిన వారిలో నాయకులు లోకిని రాము, రాజేష్ లు వున్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకి వినతి పత్రం



*మల్లాపూర్, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి*

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని మండల ఎంపీడీవోకి మండలంలోని ఆయా గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిపిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి,టిపిఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె.నరేష్ మాట్లాడారు...ఈ నేపథ్యంలో సమాచార సేకరణలో భాగంగా పలు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్, సర్వేలు డిజిటల్ కార్డులు, కులగణన, ఆర్థిక సర్వే, ఎస్ఆర్ఎస్, ఇందిరమ్మ గృహ నిర్మాణం లబ్ధిదారుల ఎంపిక మొదలైన వాటి నిర్వాహణకు సన్నాహాలు అధ్యయనాలు చేస్తోంది. ఈ సర్వేలను క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ విజయవంతంమైన కార్యోన్ముఖులుగా సేవలందిస్తున్న పంచాయతీ కార్యదర్శులగా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం. కానీ పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి విధి నిర్వాహణలో అనేక సమస్యలు ఎదుర్కొంటు ప్రత్యేకాధికారుల పాలనలో పంచాయతీల్లో నిధుల సమస్యలతో పాటు తీవ్రమైన పనిభారంతో ఆర్థికంగా, మానసికంగా కృంగి పోతోన్నారు. మాతో పంచాయతీ రాజ్ శాఖకు సంబంధం లేని పలు రకాల పనులు,సర్వేలు చేపిస్తుంది. మా ద్వారా నాణ్యమైన వివరాలు, సమాచారం అందుతున్నప్పటికీ మా సమస్యలు పరిష్కరించుటకు ప్రభుత్వం ఏ విధమైన చర్చలకు అవకాశం కల్పించకపోవడం శోచనీయం. ఈ తరుణం లో మా సమస్యల పరిష్కారానికి ఒక స్పష్టమైన కార్యచరణ ప్రకటన విడుదల చేసి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాము.

**సమస్యలు :** 1. పంచాయతీ కార్యదర్శుల పొరుగు సేవల నియామకం (ఔట్సోర్సింగ్) విధానం రద్దు పరుస్తూ ప్రస్తుతం ఓపీఎస్లలుగా పని చేస్తున్న వారిని వారు నియామకం పొందిన నాటి నుంచి సర్వీసు పరిగణిస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా మారుస్తూ వెంటనే క్రమబద్ధీకరణ చేయాలి. 2. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా 4 సంవత్సరాల కాలం పూర్తి చేసుదుని గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్దీకరణ పొందిన వారికి సర్వీసు కాలం పరిగణిస్తూ జీఓ జారీ చేయాలి. 3. గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా ఏడాది సేవా కాలం పూర్తయినందున ప్రభావిత తేది: (ఎఫెక్ట్రోడ్ డిట్ ) ను ప్రకటిస్తూ (G.O.Ms.No.84, PR &RD (Md-41)), Department, Dt: 24.02.2010 2000 (ప్రొటేషన్ పీరియడ్) డిక్లేర్ చేస్తూ జీఓ విడుదల చేయాలి. 4. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన ఆరంభం నుంచి గ్రా. పం.లకు ప్రభుత్వం ద్వారా నిధుల విడుదల లేకపోవుట మూలాన మాకు వచ్చే అరకొర జీతం నుంచీ గ్రా.ఏం.నిర్వాహణ ఖర్చులు చేస్తున్నాము. అప్పులు చేస్తున్నాము. నిధుల లేమిపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ వారు పనులు చేయాలని ఒత్తిడికి గురిచేసి మానసిక ఆందోళనకు కారణమవుతున్నాడు. IFMS ద్వారా జమ చేస్తున్న చెక్కులు నెలల తరబడి పెండింగ్లో ఉండడం. 18 నెలలుగా రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, కేంద్ర ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకపోవుట వలన గ్రామ పంచాయితీల నిర్వాహణ ఎలా చేయాలో తెలియక పం.కా.లు తీవ్రమైన మానసిక ఆందోలన బారిన పడుతున్నారు.కావున పెండింగ్ బిల్లులు, నిధులు వెంటనే విడుదల చేయాలి. లేని పక్షంలో తాము గ్రామ సంచాయితీల నిర్వహణచేయలేమని తెలుపుతున్నాము. 5. క్రీడ కోటాలో ఎంపికైన 98 మంది జేపీఎస్లను తొలగించినాడు. వారిని వెంటనే విధుల్లోకి తీసుకుని వారి సర్వీసుని క్రమబద్ధీకరించాలి. 6. ఉపాధిహామీ పథకంలో పంచాయతీ కార్యదర్శులను పర్యవేక్షకులుగా ఉండాలి. సామాజిక తనిఖీలో బాధ్యులను చేయరాదు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామ పంచాయితీలకు ఫీల్డ్ అసిస్టెంట్ లను వెంటనే నియమించాలి. 7. విది నిర్వాహణలో మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించి కారుణ్య నియామకాలు చేపట్టాలి.

## దీపావళి రోజున మట్టి పాత్ర లోనే దీపాలు వెలిగించుకోవాలి



*కోరుట్ల , అక్టోబర్ 29, ప్రజాజ్యోతి*

దీపావళి రోజున ప్రకృతి కి హాని కలగకుండా మట్టి పాత్ర లోనే దీపాలు వెలిగించుకోవాలనీ తెలుపారు. కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాలి శుభ్ దివాలి కార్యక్రమం నిర్వహించి శివ దుర్గ సమాఖ్య లోనీ సభ్యులు తయారు చేసిన మట్టి పాత్రల తో స్టాల్ ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ దీపావళి రోజు ప్రకృతి కి హాని కలగకుండా ఉండే విధంగా మట్టి పాత్ర లోనే దీపాలు వెలిగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సి ఓ లు సంధ్య గంగరాణి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

*కోరుట్ల , అక్టోబర్ 29, ప్రజాజ్యోతి*




కార్మికుల హక్కుల కోసం సంక్షేమ పథకాలపై నిరంతరం పోరాడే సంస్థ ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలను జిల్లా పట్టణ మండల కార్మిక వాడలలో నాలుగు కూడలిల వద్ద జెండాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు కార్మికుల సంక్షేమం కోసం 8 గంటల పని దినం కోసం కనీస వేతనాలు పని భద్రత కోసం దేశ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాడి చట్టాలు సాధించి పెట్టిన ఏకైక సంఘం ఏఐటీయూసీ అన్నారు ప్రధానంగా బ్రిటిష్ పాలకుల మెడలు వంచి రేడియం చట్టాలను ప్రమాదం నష్టపరిహార చట్టం 1923 నా కార్మిక సంఘాలు ఏర్పాటు చట్టం వేతనాల చెల్లింపు చట్టం 1936 పారిశ్రామిక వివాదాల చట్టం 1947 కనీస వేతనాల చట్టం ఈఎస్ఐ ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రసూతి ప్రయోజనాల చట్టం 1961 బోనస్ చెల్లింపు చట్టం 1965 కాంటాక్ట్ కార్మికుల చట్టం 1970 గ్రాటూటీ చెల్లింపు చట్టం 1972 దుకాణాల సంస్థల చట్టం 1988 బాల కార్మికుల నిషేధ చట్టం 1986 ఉద్యోగుల పదవి విరమణ పెన్షన్ పథకం 1995 భావన నిర్మాణ మరియు ఇతర కార్మిక సంక్షేమ చట్టం 1996 ఉపాధి హామీ పథక చట్టం 2005 వీటితో పాటు 27 చట్టాలను కూడా ఏఐటీయూసీ అగ్ర భాగాన నిలబడి పోరాటాలు ఉద్యమాలు చేయడం ద్వారా సాధించుకోగలిగామని తెలిపారు ఏఐటీయూసీకి కేంద్ర కార్మిక సంఘాల అనుబంధంగా రైల్వే విమాన బ్యాంకు భీమా విద్యుత్ సింగరేణి ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో పాటు అసంఘటిత రంగంలో బీడీ హమాలి అంగన్వాడి ఆశ మున్సిపల్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ కార్మిక సంఘాలలో బలోపేతమైందన్నారు ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పల్లె నుండి ఢిల్లీ వరకు పోరాడమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 27 సమ్మెలు చేశామని అనేక సమస్యలు పరిష్కారం కోసం సంక్షేమ పథకాల కోసం కార్మికుల పక్షాన దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ నిలబడిందన్నారు ఈనెల 31న అన్ని ప్రాంతాలలో కార్మిక ఏరియాలలో అరుణపతాక ఎగురవేసి చరిత్రను వివరించాలని అమరవీరులకు నివాళులర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములతో పాటు ఉపాధ్యక్షులు చిన్న విశ్వనాథం కొక్కుల శాంత ఎన్నం రాధా ఎండి ముక్రం మహమ్మద్ మౌలానా ఎండి యూసుఫ్ రామిల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు